నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
విద్యా, ఉద్యోగ సమాచారం
ప్రతి బుధవారం
8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA




శనివారం SATURDAY | 21.10.2023 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 10+10/12+8 Pages: 10+10/12+8 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 137 వెల (Price) రూ.6.50 | PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline



నన్ను కడుపులో పెట్టుకొని గజ్వేల్ నియోజకవర్గ ఓటర్లు రెండుసార్లు గెలిపించారు. లక్ష్యంగా పెట్టుకొని కొన్ని పనులు పూర్తిచేసుకున్నాం. రైలు వచ్చింది. యూనివర్సిటీలు పెట్టుకున్నం. చేయాల్సినవి చాలా ఉన్నయ్. ఈ అభివృద్ధి ఇంతటితో ఆగొద్దు. నియోజకవర్గంలో ఇండ్లు లేనివారంటూ ఉండొద్దు. మండలాల్లో అన్ని కార్యాలయాలు ఒకేచోట ఉండేలా సమీకృత కాంప్లెక్స్‌లను నిర్మించుకోవాలె. తూప్రాన్‌లో డిగ్రీ కాలేజీ పెట్టుకుందాం.

– కే చంద్రశేఖర్‌రావు

# అభివృద్ధి ఆగొద్దు ఆగం కావద్దు..

- రాష్ట్రానికే తలమానికంగా గజ్వేల్.. గెలిచిన తర్వాత నెలకో పూట మీతో ఉంటా
- మల్లన్నసాగర్, కొండపోచమ్మకు భూములిచ్చిన రైతుల త్యాగం గొప్పది
- బీఆర్‌ఎస్ పార్టీ హ్యాట్రిక్ ఖాయం.. ఈ దఫా 95–105 సీట్లలో విజయం
- గజ్వేల్‌లో ఏ పార్టీ గెలిస్తే రాష్ట్రంలో ఆ ప్రభుత్వమే.. నా మెజార్టీ మీ దయ

గజ్వేల్ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ › 2

# రేషన్‌లో సన్నాలు..

మద్దతుకు మించిన ధర లభించే అవకాశం



కేసీఆర్ మాటంటే మాటే

# రైతుకు లాభాలు




ఒక హామీతో రెండు మేళ్లు

- ఇక సన్న ధాన్యానికి మరింత డిమాండ్
- కేంద్రంతో దొడ్డు వడ్ల పంచాయితీకి పరిష్కారం
- కేసీఆర్ దూరదృష్టికి మరో నిదర్శనం

హైదరాబాద్, అక్టోబర్ 20 (నమస్తే తెలంగాణ): ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ నిర్ణయం తీసుకున్నా అందులో రైతుల సంక్షేమం ఇమిడి ఉంటుంది. ఇందుకు తాజా ఉదాహరణ రేషన్‌కార్డుల ద్వారా పేదలకు సన్నబియ్యం పంపిణీ హామీ. ఇది అమలైతే ఇటు పేదలకు అటు రైతులకు మేలు కలుగనున్నది. ప్రస్తుతం రాష్ట్రంలో 93 లక్షల తెల్ల రేషన్‌కార్డులు ఉండగా సుమారు మూడు కోట్ల మంది లబ్ధిదారులు ఉన్నారు. ప్రతినెలా సన్న బియ్యం పంపిణీకి 1.83 లక్షల టన్నులు కావాలి. ఏడాదికి 21 లక్షల టన్నుల బియ్యం కావాలి. ఇందుకు 30 లక్షల టన్నులకుపైగా ధాన్యం అవసరం. ఈ మొత్తం ధాన్యాన్ని రైతుల నుంచే కొనుగోలు చేయాలి. రాష్ట్రంలో ప్రస్తుతం రైతులు వానకాలం సీజన్‌లోనే సన్నాలను సాగు చేస్తున్నారు. వీటిని మిల్లర్లు, వ్యాపారులు పోటీ పడి కొనుగోలు చేస్తున్నారు. సన్న › 2వ పేజీలో



హెచ్‌సీఏ అధ్యక్షుడిగా

# జగన్

- పోటీపడిన తొలిసారే పీఠం కైవసం
- సమీప అభ్యర్థిపై ఉత్కంఠ విజయం
- నా గెలుపు తెలంగాణ ప్రజలకు అంకితం
- మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కవితకు జగన్ కృతజ్ఞతలు › 6

# మన పీవీని మళ్లీ అవమానించిన రాహుల్‌గాంధీ



- మంథనిలో పూలదండ కూడా కరువు
- విగ్రహానికి నివాళులైనా అర్పించని కాంగ్రెస్ నేత
- మంథనికి పీవీ 4 సార్లు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం
- మాజీ ప్రధాని పేరునైనా స్మరించనంత అహంకారం

హైదరాబాద్, అక్టోబర్ 20 (నమస్తే తెలంగాణ): తెలంగాణను ఉద్ధరిస్తామని ఊరూరా తిరిగి చెప్తున్న కాంగ్రెస్ పెద్దలు.. తెలంగాణకు గర్వకారణమైన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు పట్ల చూపుతున్న చిన్నచూపు, వివక్షను చూసి తెలంగాణ బిడ్డలు రగిలిపోతున్నారు. దేశాన్ని ప్రగతి బాట పట్టించి అపర మేధావిగా కీర్తి గడించిన పీవీని కాంగ్రెస్ అగ్ర › 2వ పేజీలో

## వీఆర్‌ఏలకు లైన్ క్లియర్ › 6

- ముగిసిన న్యాయ వివాదం
- ప్రభుత్వ అఫిడవిట్‌పై ఓఎస్‌ల విశ్వాసం
- ఫలించిన వంగ రవీందర్‌రెడ్డి చర్చలు
- పిటిషన్ ఉపసంహరించుకున్న ఓఎస్‌లు
- 20 వేల కుటుంబాల్లో ముందే వచ్చిన దసరా



## నేడు గగన్‌యాన్ తొలి టెస్ట్ ఫ్లైట్

- ఉదయం 8 గంటలకు ప్రయోగం › 4
- షార్‌లో కౌంట్‌డౌన్ మొదలు

## 2 నిమిషాల సుఖం కోసం లొంగిపోతే నష్టం ఆడపిల్లకే

- వాంఛలను నియంత్రించుకోవాలి
- కలకత్తా హైకోర్టు సూచన › 4

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE
Vencobb CHICKEN
Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 65 per dozen | 94 | 168 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 116 | 191 |

Conditions Apply.
Issued in the interest of consumers



దసరా షాపింగ్ బొనాంజా డ్రా సందర్భంగా మంత్రి సత్యవతి, దర్శకుడు అనిల్ రావిపూడి, కేఫ్‌నిలోఫర్ అధినేత బాబురావు, నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే సంపాదకులు తిగుళ్ల కృష్ణమూర్తి, కే శ్రీనివాస్‌రెడ్డి, ఏడీవీటీ జీఎం సురేందర్‌రావు, సీజీఎం ఆపరేషన్స్ శ్రీనివాస్, సర్క్యులేషన్ జీఎం రాంరెడ్డి తదితరులు

# నమస్తే తెలంగాణ పాఠకుడికి దసరా బొనాంజా కారు



- బంపర్ డ్రాలో గెలుపొందిన నీల్ గోగ్టే ఇంజినీరింగ్ కాలేజీ డైరెక్టర్ పీఎస్ మూర్తి
- లక్కీ డ్రా తీసిన మంత్రి సత్యవతి.. పేరు వెల్లడించిన దర్శకుడు అనిల్ రావిపూడి
- నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే మా ఇంటి పత్రికలు: మంత్రి సత్యవతి రాథోడ్
- నమస్తే తెలంగాణ పేరు 'శానా ఏండ్లు యాదుంటది': డైరెక్టర్ అనిల్ రావిపూడి › 6

# కాంగ్రెస్‌లో కొట్లాట

## పార్టీకి 'జగదీశ్వర్' రాజీనామా

- కొల్లాపూర్‌లో జూపల్లికి షాక్ › 5
- రాహుల్‌గాంధీకి చెన్నూర్ సెగ
- బస చేసిన హోటల్ ఎదుట ఆందోళన
- గాంధీభవన్ ఎదుట మహిళల ధర్నా
- ఇల్లందులో కోరంపై ఆగ్రహజ్వాల

# 'ఫేక్' హ్యాండ్!

## దొంగ సర్వేలతో కాంగ్రెస్ డర్టీ మైండ్‌గేమ్

- 'ది స్కూల్ ఆఫ్ పాలిటిక్స్' పేరిట నకిలీ సర్వేలు
- పబ్లిష్ చేస్తే ఎంత కావాలన్నా ఇస్తామని బేరం
- మీడియా, లక్షిత సోషల్‌మీడియా ఖాతాలే టార్గెట్

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, అక్టోబర్ 20 (నమస్తే తెలంగాణ): తెలంగాణలో ఓటమి తప్పదని తేలిపోవడంతో కాంగ్రెస్ పార్టీ అడ్డదారులకు తెరలేపింది. ఫేక్ సర్వేలతో ప్రజలను మోసగించేందుకు స్కెచ్ వేసింది. ఇందుకోసం ఊరూపేరూ లేని సంస్థల పేరుతో ప్రముఖ వెబ్‌సైట్లను, సోషల్‌మీడియాలో విపరీతంగా ఫాలోయింగ్ ఉన్న వారిని సంప్రదిస్తున్నది. తమకు అనుకూలంగా › 2వ పేజీలో

